తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
22 జూలై 2026
పేజీలు : 8
Follow :

## ప్రభుత్వ సేవల నాణ్యత పెంపే లక్ష్యం : కలెక్టర్ కోయ శ్రీహర్ష

○ఆగస్టు 1 నుంచి కమాన్‌పూర్ నూతన తహసీల్దార్ కార్యాలయం నుంచి సేవలు ప్రారంభించాలి

○ ఆసుపత్రి పనితీరు మెరుగుపడి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందాలి

○ కమాన్‌పూర్,రామగిరి మండలాల్లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్





**పెద్దపల్లి /కమాన్‌పూర్,/ రామగిరి, జూలై 21 (జనంసాక్షి) :** ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సమర్థవంతంగా, నాణ్యంగా అందించడమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం కమాన్‌పూర్, రామగిరి మండలాల్లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ గుండారం ఎం.పీ.పీ.ఎస్. పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కమాన్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నూతన తహసీల్దార్ కార్యాలయం, ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియ, పెంచికల్‌పేట్ గ్రామంలోని సింగరేణి భూములు, రామగిరి నూతన తహసీల్దార్ కార్యాలయం, మేడిపల్లి ఇండస్ట్రియల్ పార్క్ స్థలాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గుండారం ఎం.పీ.పీ.ఎస్. పాఠశాల లో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి అదనపు బోధన అందించాలని, ప్రాథమిక పాఠశాల స్థాయిలోనే ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం, వంటి ప్రాథమిక నైపుణ్యాలు పూర్తిస్థాయిలో

**వార్తా లోపలి పేజీలో**

### ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు కు రాష్ట్ర మంత్రి హోదా కల్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



**పెద్దపల్లి,జూలై 21(జనంసాక్షి) :** ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు కు రాష్ట్ర మంత్రి హోదాను కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జి.ఓ.ఆర్.టి. నెం.1064ను విడుదల చేసింది. ప్రభుత్వ విప్‌లుగా బాధ్యతలు నిర్వహిస్తున్న చింతకుంట విజయరమణరావుతో పాటు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, వేముల వీరేశంలకు కూడా రాష్ట్ర మంత్రి హోదాను ప్రభుత్వం కల్పించింది. ఉత్తర్వుల ప్రకారం స్టేట్ వారెంట్ ఆఫ్ ప్రిసిడెన్స్‌లోని ఆర్టికల్–18 ప్రకారం రాష్ట్ర మంత్రి హోదాకు సంబంధించిన అధికారిక ప్రోటోకాల్‌లు, మర్యాదలు వీరికి వర్తించనున్నాయి.

## అమ్మ నగర్ బ్రిడ్జి తో దూరభారం తగ్గుతుంది

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 21 జనంసాక్షి :**
ఇందూరు: నూతన వంతెన నిర్మాణంతో నిజామాబాద్ రూరల్ – పట్టణం మధ్య దూరాభారం తగ్గుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని అమ్మ వెంచర్ సమీపంలో నిర్మించిన వంతెనను మంగళవారం ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలోని 4వ డివిజన్ నుంచి 22వ డివిజన్ లోకి వెళ్లేందుకు బ్రిడ్జి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రధానంగా విద్యా లయాలను, మార్కెట్ కు, ఇతర పనుల నిమిత్తం వచ్చే వారికి దూరభారం తగ్గుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, మేయర్ ఉమారాణి, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్, స్థానిక కార్పొరేటర్ వైష్ణవి సుధా, నాగోల్ల లక్ష్మీనారాయణ, జ్యోతి మురళి, ప్రసూన శ్రీనివాస్, బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వంతెన అంచనాలను సిద్ధం చేయాలి

### శ్రీనగర్ లో లో లెవెల్ బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 21 జనంసాక్షి :**
ఇందూరు: ప్రజలకు సౌకర్యంగా ఉండేలా నూతన వంతెన నిర్మాణానికి అవసరమైన అంచనాలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ సూచించారు. నగరంలోని వినాయక నగర్ నుంచి ఎల్లమ్మ గుట్టకు వెళ్లే దారిలో బాల హనుమాన్ ఆలయం పక్కన గల లో లెవెల్ వంతెనని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వర్షాకాలం వంతెన వద్ద నీరు చేరి వాహన రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని తన దృష్టికి వచ్చిందన్నారు. అలాగే బ్రిడ్జి ఇరువైపులా రోడ్డు దెబ్బ తినడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, తక్షణమే చదును చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన వంతెన నిర్మాణానికి అంచనాలను సిద్ధం చేసి ప్రపోజల్ పెట్టాలని సూచించారు. వీలైనంత తొందరగా సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ఎమ్మెల్యే వెంట స్థానిక కార్పొరేటర్ బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్, నాగోల్ల లక్ష్మీనారాయణ, జ్యోతి మురళి, ఏబీవీపీ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగాల భర్తీపై ఎనీ టైం చర్చకు సిద్ధం

○బిఆర్ఎస్ ది పదేళ్ల పాలన కాంగ్రెస్ ది రెండున్నర ఏళ్ల ప్రజాపాలనపై చర్చకు సిద్ధమా

○ఉద్యోగాల పేరిట కేటీఆర్ దొంగ ఏడుపు ○ఎమ్మెల్సీ టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

○విలేకరుల సమావేశంలో ఘాటు వ్యాఖ్యలు




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 21 జనంసాక్షి :** ఉద్యోగాల భర్తీపై ఎప్పుడైనా ఎక్కడైనా ఎనీ టైం చర్చలకు సిద్ధమని, 10 ఏళ్ల పాలనలో టిఆర్ఎస్ చేసింది రెండున్నర ఏళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రజా పాలన పై చర్చకు సిద్ధమా?అని టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... కాలేశ్వరం బ్యారేజ్ నిర్మించి రెండున్నర సంవత్సరాల పూర్తి కాకముందే నెర్రెలు బాసిందని, ఇప్పుడు ఇరిగేషన్ లో కేంద్ర బిందువైన హరీష్ రావు కరువు కరువు అంటూ ఏ కరువు పెడుతున్నారని ఎద్దేవ చేశారు. ఉద్యోగాల గురించి కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలు నిరుద్యోగులకు ఇచ్చిందని హాస్యాస్పదంగా మాట్లాడుతున్నారని అన్నారు. బావ బామ్మర్దుల ఇద్దరిదీ విచిత్రమైన పరిస్థితి ఉందని బి ఆర్ ఎస్ పాలనలో కెసిఆర్ కుటుంబ సభ్యులకు మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని అన్నారు, 70 వేల ఉద్యోగాలు ఇచ్చిన సువర్ణ ప్రజా పాలన కాంగ్రెస్ ది అని, బి ఆర్ ఎస్ పదేళ్ల రాబందు పాలనలో ప్రజలు అష్ట కష్టాలపాలు అయ్యారని ,కాలేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్లు గోదావరిలో పోశారని అన్ని తనై వ్యవరించిన కేసీఆర్ ఇప్పుడు మౌనంగా ఎందుకు ఉన్నారని నిలదీశారు. అనంతరం బిజెపి నేతలకు టి పి సి సి చీఫ్ కౌంటర్ ఇచ్చారు. నీట్ ప్రశ్నపత్రాలను లీక్ చేసి ఇంతమంది నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారో తమ విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రుల నేతృత్వంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధికి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు ఆయన అన్నారు. ఈయన వెంట రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి గడువు గంగాధర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### 21వ డివిజన్ వికలాంగుల కాలనీలో
## రూ.19 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

◆వికలాంగులకు అన్ని మౌలిక వసతులు, పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పిస్తాం..

◆నగర పాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్.,

**కరీంనగర్ అర్బన్, జులై 21 (జనంసాక్షి) :** కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నగరంలోని 21వ డివిజన్ వికలాంగుల కాలనీలో మున్సిపల్ సాధారణ నిధుల నుంచి రూ.19 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... వికలాంగుల కాలనీలో నివసిస్తున్న ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుద్ధ్య సౌకర్యాలు, అవసరమైన అన్ని మౌలిక వసతులను దశలవారీగా కల్పించేందుకు నగరపాలక సంస్థ కట్టుబడి ఉందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తూ, నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వరాల నర్సింగం, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మున్సిపల్ అధికారులు, వికలాంగుల సంఘ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## బోధన్ లో ఆరె కటిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు

### బోనమెత్తిన ఆర్డీవో విజయ కుమారి

**బోధన్, జూలై 21 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలోని 36వ వార్డులో ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో ఆషాఢమాసం పురస్కరించుకొని బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, బాజా భజంత్రీల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఆర్డీఓ విజయకుమారి పాల్గొని బోనం ఎత్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే 36వ వార్డు కౌన్సిలర్ సభా జావేద్ బేగం పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించారు. ఆరె కటికె సంఘం మహిళలు బోనాలు ఎత్తుకొని కాలనీ వాసులతో మరియు బాలబాలికలతో బోనాల ఊరేగింపు 36వ వార్డు సర్పత్ కెనాల్ ప్రాంతం నుండి ప్రారంభమై కుమ్మర్‌గల్లీలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో బోనాలు సమర్పించి, అనంతరం ఓల్డ్ బస్టాండ్ సమీపంలోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు గంగారాం చౌదరి, రాజులాల్, మహేష్, రాజేందర్, రాజేశ్వర్, గంగులాల్, మహిరాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఇంటా వర్షపు నీటి సంరక్షణ చేపట్టాలి

**మంథని, (జనంసాక్షి ) :** భారత ప్రభుత్వ జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జల సంచయ్ జన భాగీదారి 3.0 కార్యక్రమంలో భాగంగా మంథని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ మేనేజర్ యు. శారద, టీపీబీఓ వి. అశోక్ మెప్మా ఆర్పీలతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షపు నీటి సంరక్షణ, ఇంకుడు గుంతల ఏర్పాటు, నీటి వృథా నివారణ, భూగర్భ జలాల పెంపు, చెరువుల పరిరక్షణ వంటి అంశాలు. ప్రతి ఇంటిలో వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా భావితరాలకు నీటి భద్రతను అందించవచ్చని పేర్కొన్నారు. నీటి వనరుల సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఓ బి. లావణ్య, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




## వీణవంక గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు పెంచాలి

### ఆన్ లైన్ లో కార్మికుల పేర్లు నమోదు చేయాలి :సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్

వీణవంక జులై 21( జనంసాక్షి) వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలోకార్మికులతో కలిసి కార్మికుల సమస్యలు తెలుసుకుని వార్తల ద్వారా తెలియజేస్తూ గ్రామపంచాయతీ కార్మికుల కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని,ఎన్నికల ముందు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగ భద్రత,కనీస వేతనం అమలు చేయాలని,గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెల ఒకటో తేదీ నుండి పదవ తేదీ లోపు వేతనాలు నేరుగా బ్యాంక్ అకౌంట్ ద్వారా ఖాతాలలో జమ చేయాలని, కార్మికులందరికీ పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సదుపాయం కల్పించాలని ఆన్ లైన్ లో పేర్లు నమోదు లేని కార్మికుల పేర్లను వెంటనే నమోదు చేయాలని, గతంలో ఇచ్చిన జీవోలను పకడ్బందీగా అమలు చేయాలని, కార్మికులకు సబ్బులు, కొబ్బరినూనె,ప్రతి సంవత్సరం రెండు జాతల బట్టలు, గ్లౌజులు, బూట్లు, వర్షాకాలంలో రెన్ కోట్లు,ఇతరత్రా పనికి సంబంధించిన పనిముట్లు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పిల్లి రవి యాదవ్, కరోబార్ యూనియన్ నాయకులు కొమ్ము ప్రేమ్ కుమార్,సిబ్బంది గోడిశాల కొమురయ్య, సులేమాన్,తిరుపతి,రాజు రాజేశ్వరి, మల్లక్క,సారయ్య,తోపాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల భద్రతే పోలీసుల లక్ష్యం

◆ వన మహోత్సవంలో మొక్కలు నాటిన సిపి

◆ సర్కిల్ కార్యాలయంలో వార్షిక తనిఖీలు

**ఇల్లందకుంట, జూలై 22 (జనం సాక్షి)** ప్రజల భద్రతే పోలీసుల లక్ష్యమని, పోలీసింగ్ లో ప్రజల భాగ్యస్వామ్యమే విజయానికి మూలమని కరీంనగర్ సీపీ గౌస్ ఆలం అన్నారు. కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజా భద్రత పర్యావరణ పరిరక్షణ విద్యార్థులతో అవగాహన, రోడ్డు భద్రత పోలీసింగ్ బలోపేతానికి సంబంధించిన కార్యక్రమాలలో పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా అత్యవసర పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్లు ముద్రించిన ఎక్సమ్ పాళ్లను విద్యార్థులకు పంపిణీ చేసి ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పోలీస్ ప్రజల సమన్వయంతోనే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని గ్రామాల్లో మాదకద్రవ్యాలు, జూదం ,సైబర్ మోసాలు, గురించి తెలిసినట్లయితే పోలీసులకు సమాచారం అందజేయాలని వెల్లడించారు. ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్లో వార్షిక తనిఖీని నిర్వహించి చట్ట అమలు క్రైమ్ వెహికల్స్ ప్రభుత్వ ఆసుపత్రులు పలు కేసుల దర్యాప్తు గురించి పారా తీసి సూచనలు ఇచ్చారు. అనంతరం జమ్మికుంట రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసి ప్రతి విషయం గురించి పోలీస్ అధికారులను ఆరా తీయడంతో పాటు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రజలకు వేగవంతమైన పారదర్శకమైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట రూరల్ ఇన్స్పెక్టర్ పులి వెంకట్ ఎస్సై క్రాంతి కుమార్ తోపాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




### ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలపై ఆగస్టు 1న
## చలో హైదరాబాద్ మహాధర్నా గోడపత్రిక ఆవిష్కరణ

ఇల్లంతకుంట, జూలై 21(జనంసాక్షి ) ఉపాధ్యాయులు, ఉద్యోగుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 1న నిర్వహించనున్న చలో హైదరాబాద్ మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ నేడు ఇల్లంతకుంట ఎంఆర్సి లో గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు, పీఆర్‌సీ అమలు, పదోన్నతులు, ఖాళీల భర్తీ, ఒప్పంద ఉద్యోగుల సమస్యలు, ఇతర ఉద్యోగ సంబంధిత సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న మహాధర్నాలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ చెప్యాల శ్రీనివాస్ గౌడ్ టిపియుఎస్ మండలప్రధాన కార్యదర్శి మదన్ మోహన్ రావు సంఘం నాయకులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.





## వర్షపు నీటిని ఒడిసి పట్టి..

## భావి తరాలకు నీటి భద్రతను అందిద్దాం

### మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్..

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 21 (జనంసాక్షి)

దేవునిపల్లి ప్రభుత్వ పాఠశాలలో వైభవంగా 'క్యాచ్ ది రెయిన్' కార్యక్రమం... మానవ మనుగడకు నీరే జీవాధారమని, వర్షించే ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించుకోవాలని కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పిలుపునిచ్చారు.జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి ప్రభుత్వ పాఠశాలలో మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన "క్యాచ్ ది రెయిన్" (వేర్ ఇట్ ఫాల్స్, వెన్ ఇట్ ఫాల్స్) కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ,

పడే ప్రతి వర్షపు బొట్టునూ వృథా చేయకుండా ఒడిసి పట్టుకొని, సరైన పద్ధతుల్లో సద్వినియోగం చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. రైతుల ఆవేదన,నీటి విలువ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం చేసే రైతులకు నీటి విలువ బాగా తెలుసని, ఒక్క వర్షపు చుక్క కోసం వారు ఎంతగానో ఎదురుచూస్తారని గుర్తుచేశారు.విద్యార్థులకు సూచనఅంతటి విలువైన నీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వృథా చేయవద్దని విద్యార్థులకు హితవు పలికారు. ఇళ్లలో కూడా నీటిని పొదుపుగా వాడుతూ, భావి తరాల భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కాసర్ల గోదావరి స్వామి, కమిషనర్ పర్వతాలు, డి.ఈ. హన్మంత్ రావు, టి.పి.ఓ. వినీత్, హెడ్ మాస్టర్ గంగా కిషన్, ఉపాధ్యాయులు, మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ హాస్టల్‌లో

## నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

### అధికారులతో మాట్లాడిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 21 (జనంసాక్షి):

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ బాలికల హాస్టల్‌లో నెలకొన్న తాగునీటి సమస్యపై సమాచారం అందుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ వెంటనే స్పందించారు. స్వయంగా హాస్టల్‌ను సందర్శించి విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు.

అనంతరం మిషన్ భగీరథ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి నీటి సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు. వారం రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థినులతో ముచ్చటించిన ఉమారాణి శ్రీనివాస్, వారికి అందిస్తున్న భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని హాస్టల్ నిర్వాహకులకు సూచించారు. విద్యార్థినుల ఆరోగ్యం, సంక్షేమం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ వనిత రామ్మోహన్, మిషన్ భగీరథ డీఈ హన్మంత్ రావు, హాస్టల్ వార్డెన్ స్వప్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో

## వేడుకగా బోనాల పండుగ

### అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, జూలై 21 (జనంసాక్షి) :



బోనాలు తెలంగాణ రాష్ట్రానికి ప్రతీక అని, రాష్ట్ర పండుగగా పరిగణించడం జరిగిందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వేడుకగా ఏర్పాటు చేసినటువంటి బోనాల ఉత్సవాలను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం బోనాల పండుగను చాలా సంతోషంతో తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించడం జరుగుతుందని, కుటుంబ సభ్యులతో మమేకమై వేడుకను నిర్వహించుకుంటారని తెలిపారు. విద్యా సంస్థల్లో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా బోనాల ఉత్సవాలను చాలా గొప్పగా నిర్వహించుకోవడం జరిగినదని, ప్రతి ఒక్కరూ సంస్కృతి సాంప్రదాయాలను పాటించాలని, అమ్మవారిని వివిధ రూపంలో కొలవాలని వారు చెప్పారు. బోనం అంటే భోజనం అని ఆ భోజనాన్ని మనం అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తామని అనంతరం అందరికీ పంపిణీ చేస్తామని వారు గుర్తు చేశారు. చాలా గొప్ప ఆచారమైనటువంటి బోనం సమర్పణ ద్వారా సుఖసంతోషాలతో సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొంటుందని గుర్తు చేశారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపచేసాయి. ప్రధానంగా విద్యార్థులు నరేందర్ రెడ్డి కి బోనం అందజేసి ప్రత్యేక నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం

పిట్లం జూలై 21 (జనం సాక్షి)



పిట్లం మండల కేంద్రంలోని జిల్లా ఈగల్ టీం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలో గల కిరాణా దుకాణాలు, పాన్ షాప్ ల వద్ద డాగ్ స్క్వాడ్ తో విస్తృత తనిఖీలు చేపట్టినట్లు స్థానిక ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలు లాంటి చెడు వ్యసనాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు అని అన్నారు. డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా ప్రతి ఒక్కరూ సైనికుల వలె పాటుపడాలన్నారు. సమాజానికి చేటు చేసే మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ ఎవరైనా అమ్మిన చట్టపరంగా తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అక్రమ విక్రయాలపై ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.



## ఇనుప సామాగ్రి మరియు వ్యవసాయ విద్యుత్ కేబుల్ వైరు చోరీ కేసుల్లో నలుగురు అరెస్టు రిమాండ్

### ఎస్సై శ్రీకాంత్ అభినందించిన రైతులు..

గంభీరావుపేట, జూలై 21 (జనం సాక్షి):

గత కొన్ని రోజుల కింద సింగసముద్రం పెద్ద కాలువ కింద ఉన్న బోరు మోటార్లు, బావి కేబుల్ వైర్లను, మరియు రైస్ మిల్లులో ఇనుప సామాగ్రి దొంగతనం చేసిన దొంగలను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం, ఇటీవల మండల పరిధిలోని పెద్ద కాల్వ కింద రైతుల మోటర్ కేబుల్ వైర్ల దొంగతనం, మరియు లింగన్నపేట ఇండస్ట్రీ రైస్ మిల్లులో ఇనప రాడ్లు సామాగ్రి చోరీ కేసులో ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, నిఘా సమాచారంతో నిందితులను గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.విచారణలో నిందితులు కేబుల్ వైర్లను దొంగిలించినట్లు అంగీకరించారని, వారి వద్ద నుంచి దొంగిలించిన కేబుల్ వైర్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.ప్రజలు అనుమానాస్పద వ్యక్తులు లేదా దొంగతనాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్సై శ్రీకాంత్ సూచించారు.

## యాచారంలో ఉచిత ఆరోగ్య శిబిరం

సదాశివనగర్ జూలై 21 (జనంసాక్షి)



సదాశివనగర్ మండలంలోని యాచారం గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యులు గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి తదితర వ్యాధులపై పరీక్షలు చేసి అవసరమైన వైద్య సలహాలు అందించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధులు ముదరకముందే గుర్తించి చికిత్స పొందితే మెరుగైన ఫలితాలు ఉంటాయని తెలిపారు.గ్రామస్తులు పెద్ద సంఖ్యలో శిబిరానికి హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ గణేష్ నాయక్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిజాంసాగర్ మండల కేంద్రంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, చెక్కుల పంపిణీ

### డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ గారి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కుల అందజేత.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 21 (జనం సాక్షి)



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం కింద నిజాంసాగర్ మండలంలోని వడ్డేపల్లి, మల్లూరు, బ్రాహ్మణపల్లి, అచ్చంపేట, బంజేపల్లి గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు మంగళవారం నిజాంసాగర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీ ఏలే మల్లికార్జున్ గారిచేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కట్టుబడి పనిచేస్తోందన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటి మనోజ్ కుమార్ నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రజా పండరి, నిజాంసాగర్ మండల తహసీల్దార్, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కరీంనగర్ డైరీ చైర్మన్ చలిమెడ రాజేశ్వర్ రావుకు ప్రతిష్టాత్మక డాక్టరేట్

## ఘనంగా సత్కరించిన డిప్యూటీ మేయర్ సునీల్ రావు



**కరీంనగర్ బ్యూరో, జూలై 21 (జనంసాక్షి) :** అమెరికాకు చెందిన మేరీల్యాండ్ యూనివర్సిటీ నుండి ప్రతిష్టాత్మక గౌరవ డాక్టరేట్ అందుకున్న కరీంనగర్ డైరీ చైర్మన్ చలిమెడ రాజేశ్వరరావు ను సప్తగిరి కాలనీలోని తన నివాసంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. గత 40 సంవత్సరాలుగా కరీంనగర్ డైరీని విజయపథంలో నడిపిస్తూ, పాడి పరిశ్రమలో ఆయన చేసిన విప్లవాత్మకమైన కృషికి, విశేష సేవలకు గుర్తింపుగానే మేరీల్యాండ్ యూనివర్సిటీ ఈ గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేయడం జరిగిందని సునీల్ రావు కొనియాడారు. వేలాది మంది పాడి రైతుల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ, వారికి సన్మార్గం చూపుతూ, కరీంనగర్ డైరీకి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడంలో రాజేశ్వరరావు పాత్ర ఎనలేనిదని ప్రశంసించారు. ఇదే రెట్టించిన ఉత్సాహంతో రాబోయే రోజుల్లో కరీంనగర్ డైరీ పేరును దేశవ్యాప్తంగా మారుమ్రోగేలా మరింతగా కృషి చేయాలని, పాడి పరిశ్రమ అభివృద్ధికి మరిన్ని నూతన కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షిస్తూ, డాక్టరేట్ పొందిన శుభ సందర్భంగా రాజేశ్వరరావు కు సునీల్ రావు తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# శంకరపట్నం కేజీబీవీలో స్పాట్ అడ్మిషన్లకు ఆహ్వానం




**శంకరపట్నం జూలై 21 (జనం సాక్షి):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో 2026?27 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రత్యేక అధికారి (ఎస్ఓ) మాధవి తెలిపారు.పాఠశాలలో 6వ తరగతిలో 15 సీట్లు, 7వ తరగతిలో 10 సీట్లు అందుబాటులో ఉండగా, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 15 సీట్లు, బైపీసీ విభాగంలో 10 సీట్లు ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు.ఈ నెల 25వ తేదీ ఉదయం 9 గంటలకు అర్హత కలిగిన విద్యార్థినులు తమ విద్యార్హతలు, జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, కులం, ఆదాయం, టీసీ, స్టడీ సర్టిఫికెట్ తదితర అవసరమైన ఒరిజినల్ ధ్రువపత్రాలతో నేరుగా కేజీబీవీ పాఠశాలకు హాజరుకావాలని సూచించారు. పేద, గ్రామీణ ప్రాంతాల బాలికలకు నాణ్యమైన ఉచిత విద్య, వసతి, భోజనం తదితర సౌకర్యాలు కేజీబీవీలో అందుబాటులో ఉన్నాయని, అర్హత కలిగిన విద్యార్థినుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లలను వెంటనే అడ్మిషన్ చేయించాలని ఎస్ఓ మాధవి కోరారు.

# అర్బన్ బ్యాంకు అభివృద్దే తమ లక్ష్యం : పిఐసి చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి



**కరీంనగర్ బ్యూరో, జూలై 21 (జనంసాక్షి) :** కరీంనగర్ అర్బన్ బ్యాంకు అభివృద్దే తమ లక్ష్యంగా పని చేస్తానని పిఐసి చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో, సహకార మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కమిటీని ప్రభుత్వ జీవో ద్వారా తమను నియమించారని తెలిపారు. అనంతరం జరిగిన ఎన్నికలు సక్రమంగా జరగలేదని బ్యాంక్ బైలా ప్రకారం,1964 సహకార చట్టం ప్రకారం జరగలేదని వరంగల్ సహకార ట్రిబ్యునల్ను ఆశ్రయించడంతో కమిటీ పై స్టేఇచ్చి వివాదాస్పద ఎన్నికలకు ముందున్న పిఐసి కమిటీని కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కోర్టు ఆదేశాలను అధికారులు ఆమోదించి ట్రిబ్యునల్ ఆర్డర్ ద్వారా ఇప్పటికే మేము పదవిలో కొనసాగుతున్నామని, తమ కమిటీనే కొనసాగిస్తారని ఆశిస్తున్నానని, జిల్లా మంత్రుల పర్యవేక్షణలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్రావు సూచనలతో బ్యాంక్ అభివృద్ధికి తమ కమిటీ కృషి చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో మదుపు మోహన్, లక్ష్మణ్ రాజు, అలుగు విద్యాసాగర్, ముక్క భాస్కర్, సందీప్, నాగుల సతీష్, మార్కా రాజు, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ పనులు చేస్తూ పై నుండి జారి పడిన ఘటనలో కార్మికుడు మృతి



**మేడిపల్లి,జూలై 21 (జనంసాక్షి):** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో మంగళవారం రోజున జరిగిన ప్రమాద సంఘటనలో వివరాలను స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎం శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా, పామూరు మండలం వగ్గంపల్లి గ్రామానికి చెందిన బల్లారపు రవీంద్ర (31), ప్రస్తుతం ఉపాధి నిమిత్తం కొండాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న భవనంపై ఎలివేషన్ పనులు చేస్తుండగా, సుమారు 25 అడుగుల ఎత్తులో ఉన్న పరంచా (స్కాఫోల్డింగ్) చెక్కపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడిపోయిన ఘటనలో అతని కుడి తొడ భాగంలో తీవ్ర గాయమై, అధిక రక్తస్రావం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడి తండ్రి బల్లారపు నర్సయ్య ఫిర్యాదు మేరకు మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి, ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.




# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్ ఉద్యోగుల సంఘం హుజురాబాద్ యూనిట్ నియామకం

### అధ్యక్షునిగా గంజి జయవర్ధన్ ఏకగ్రీవ ఎన్నిక

**హుజురాబాద్, జూలై 21 (జనం సాక్షి ) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్ ఉద్యోగుల సంఘం హుజురాబాద్ యూనిట్ అధ్యక్షునిగా గంజి జయవర్ధన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హుజురాబాద్ యూనిట్ అధ్యక్షునిగా పనిచేసిన మహమ్మద్ ఉస్మాన్ పాషా ఫిబ్రవరి 2026లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైనందున హుజురాబాద్ యూనిట్ అధ్యక్షస్థానం కాళీ ఏర్పడింది. ఈ స్థానంలో అసోసియేట్ అధ్యక్షులు గా ఉన్న లక్ష్మయ్య ను ఇంచార్జ్ గా అధ్యక్ష స్థానంలో పనిచేశారు. జిల్లా సంఘం సూచనల మేరకు మంగళవారం యూనిట్ అధ్యక్ష స్థానానికి నామినేషన్, బుధవారం ఎన్నికలు జరుపుటకు ఎన్నికల అధికారి దొంత శ్రీనివాస్ ఎన్నికలు నిర్వహించుటకు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం హుజురాబాద్ యూనిట్ అధ్యక్ష ఎన్నికకు నామినేషన్లు స్వీకరించగా అధ్యక్షునిగా బరిలో నిలిచిన ఇప్పటివరకు హుజురాబాద్ యూనిట్ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న గంజి జయవర్ధన్ అధ్యక్ష స్థానానికి నామినేషన్ దాఖలా చేశారు.స్క్రూట్నీ లో ఎన్నికల అధికారి దొంత శ్రీనివాస్ నామినేషన్లు పరిశీలించిన ఒకే ఒక్క నామినేషన్ గంజి జయవర్ధన్ నామినేషన్ సవ్యంగా ఉందని ఎన్నికల అధికారి ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్ ఉద్యోగుల సంఘం హుజురాబాద్ యూనిట్ అధ్యక్షస్థానానికి గంజి జవర్ధన్ ఏకగ్రీవంగా గెలుపొందినట్లు ఎన్నికల అధికారి దొంత శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ జాయింట్ సెక్రెటరీ వీరస్వామి, అసోసియేట్ అధ్యక్షులు ఇన్నార్డి అధ్యక్షులు లక్ష్మయ్య, హుజురాబాద్ యూనిట్ కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# జయన్న ఫౌండేషన్ సేవలు సమాజానికి ఆదర్శమని ప్రశంసలు

◆సిర్సపల్లి గ్రామంలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

◆ జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 7 లక్షల సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు



**హుజురాబాద్, జూలై 21(జనంసాక్షి)** గ్రామస్తులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో జయన్న ఫౌండేషన్ నిర్వాహకులు, సింగాపూర్ మాజీ ఎంపీటీసీ గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి సుమారు రూ.7 లక్షల సొంత ఖర్చుతో సిర్సపల్లి గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. సోమవారం గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో కలిసి గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి వాటర్ ప్లాంట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సరిత జయపాల్ రెడ్డి మాట్లాడుతూ... కష్టపడి పైకొచ్చిన వారు సంపాదించిన దాంట్లో కొంత సమాజ శ్రేయస్సు కోసం ఖర్చు చేస్తే సార్థకత ఉంటుందని, సమాజాని కి సేవ చేస్తే తమకు ఏదో ఒక రోజు, ఏదో ఒక రూపంలో తిరిగి వస్తుందని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. సమాజం బాగుంటేనే మనం కూడా బాగుంటామని అన్నారు. సమాజ సేవ మనిషికి నిజమైన ఆనందాన్ని, ఇతరులకు సహాయం చేయడం ద్వారా మనసుకు శాంతి, ఆత్మసంతృప్తి కలుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు జయన్న ఫౌండేషన్ అండగా ఉంటుందని అన్నారు. పరీక్షల సమయాల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకూడదని పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, వాటర్ బాటిళ్లు, టిఫిన్, రవాణా ఖర్చులు అందించినట్లు తెలిపారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వందల మందికి కంటి ఆపరేషన్లు చేయించామని తెలిపారు. గ్రామ ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడానికి మినరల్ వాటర్ ప్లాంటు ఏర్పాటు చేసిన గుడిపాటి సరిత జయపాల్రెడ్డి సేవలు నిజంగా అభినందనీయమని, కలుషిత నీటి వల్ల వచ్చే వ్యాధులు తగ్గి, ప్రజల ఆరోగ్యం మెరుగు పడుతుందని ఇలాంటి మంచి పనులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని గ్రామసర్పంచ్ పోల్సాని రామారావు, పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు ఎడవెల్లి కొండాలరెడ్డి, రాజపల్లి, చెల్పూర్ సర్పంచులు కట్కూరి మల్లారెడ్డి, వంతడుపుల కస్తూరి, కౌన్సిలర్ ఖాలిక్ హుస్సేన్, ఉప సర్పంచ్ జనగామ రాజేశ్వర్రావు, మాజీ సర్పంచ్ సువర్ణ విజయ్ కుమార్, గ్రామపంచాయితీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మారెడ్డిలో సీసీ కెమెరాలు, సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన

## నేరాల నియంత్రణకు ప్రతి ఇంటి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



**ఎల్లారెడ్డి జనం సాక్షి జూలై 21 :** ఎల్లారెడ్డి మండలం తిమ్మారెడ్డి గ్రామాన్ని ఈ రోజు ఉదయం ఎల్లారెడ్డి ఎస్‌డీపీఓ సందర్శించి గ్రామస్తులతో సమావేశమై పలు అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణ, నేరస్తుల గుర్తింపులో ఉపయోగం గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లు, దుకాణాల వద్ద కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాల గురించి మాట్లాడుతూ ఆన్‌లైన్ మోసాలు, నకిలీ కాల్స్, అనుమానాస్పద లింకులు, ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎవరైనా డబ్బులు, లాఖ అడిగితే వెంటనే 1930 కి ఫిర్యాదు చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వల్ల వ్యక్తులు, కుటుంబాలు, సమాజంపై పడే దుష్ప్రభావాల గురించి వివరించి యువత గంజాయి, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామంలో ఎక్కడైనా అక్రమ కార్యకలాపాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజు, గ్రామ సర్పంచ్ అనసూయ, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామస్తులు ఈ అవగాహన కార్యక్రమాన్ని అభినందిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# వనమహోత్సవంలో భాగంగా ఈతమొక్కలు నాటిన ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ కామారెడ్డి



**కామారెడ్డి జిల్లాప్రతినిధి జూలై 21 (జనంసాక్షి)** వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి మండలంలోని చిన్న మల్లారెడ్డి గ్రామంలో ఈతమొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారి ముకుంద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈతమొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. అలాగే, రాష్ట్రంలో ఈత చెట్ల పెంపకం గౌడ కుల వృత్తిదారుల జీవనోపాధికి ఎంతో ఉపయోగకరమని, ఈతమొక్కల పెంపకాన్ని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామీణ జీవనోపాధికి కూడా తోడ్పాటు అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఖా అరుణ్ చంద్ర, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ సంపత్ కృష్ణ, సబ్ ఇన్స్పెక్టర్లు విక్రమ్ కుమార్, శ్రీనివాసరావు, ఐఖా అన్నపూర్ణ, హెడ్ కానిస్టేబుళ్లు శ్రీ జాన్, ఫరీద్, కానిస్టేబుళ్లు ఘోరీ, శ్రీ రాజు, శ్రీ దినేష్, శరత్, శ్రీ పవన్, బాబు పాల్గొన్నారు. అదే విధంగా గ్రామ సర్పంచ్ భీమయ్యల లక్ష్మీ రాజు, ఉప సర్పంచ్ శ్రీ లక్ష్మీ నారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు ధర్మగోని కిషన్ గౌడ్, ట్రెజరర్ రాజేందర్ గౌడ్, సంఘ సభ్యులు శ్రీకాంత్ గౌడ్, రాజా గౌడ్, అంజా గౌడ్, శ్యామ గౌడ్, ప్రశాంత్ గౌడ్, నర్సా గౌడ్ తదితరులు పాల్గొని ఈత మొక్కలను నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# ఎల్ నినో పై రైతులకు అవగాహన కార్యక్రమం

**ఎల్లారెడ్డి (జనం సాక్షి )జూలై 21:** ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు గండిమాసానిపేటలో ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు తగ్గే అవకాశం ఉందని, రైతులు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. కామారెడ్డి జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎల్ నినో ప్రభావం, వాతావరణ మార్పుల దృష్ట్యా పంటల ఎంపిక, నీటి వినియోగం, ప్రత్యామ్నాయ పంటల గురించి గ్రామ రైతు విస్తరణ అధికారి రవీందర్ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్ అట్కారి చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తలారి సతీష్, నాయకులు నారాయణ, కూచులకంటి శంకర్ గ్రామ రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పరిస్థితులకు అనుగుణంగా పంట సాగు చేయాలి

## వ్యవసాయ విస్తారణ అధికారి కావేరి

**పిట్లం జూలై 21(జనం సాక్షి)** పిట్లం మండల పరిధిలోని చిన్న కొడపుగల్ రైతు వేదికలో రైతు నేస్తం, ఎలినినో ప్రభావం తో ఆరుతడి పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు వ్యవసాయ విస్తరణ అధికారి కావేరి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రస్తుత వాతావరణ దృష్టిలో ఉంచుకొని ఎక్కువ నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా తక్కువ నీరు అవసరమైనటువంటి పంటలను సాగు చేయాలని సూచించడం జరిగింది. రానున్న రోజుల్లో వాతావరణ పరిస్థితులు ఎక్కువ ఉష్ణోగ్రత ఎలినినో ప్రభావం ఉండడం వల్ల మొక్కజొన్న, కంది, పొద్దు తిరుగుడు, నువ్వులు వంటి పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. ఎలినినో ప్రభావం వల్ల రైతులు పెట్టుబడి నష్టం పోకూడదు అనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ విధంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న కొడప్గల్ పిఎసిఎస్ చైర్మన్ నాగిరెడ్డి, స్థానిక సర్పంచ్ రెడ్డి కిరణ్ కుమార్, సొసైటీ డైరెక్టర్లు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, మరియు రైతులు పాల్గొనడం జరిగింది.





# తెలంగాణ గ్రామీణ బ్యాంకు ద్వారా రైతుకు డ్రోన్ పరికరం అందజేత

**సిరికొండ, జూలై 21 (జనంసాక్షి):** సిరికొండ మండలంలోని చిన్న వాల్గొట్ గ్రామానికి చెందిన రైతు మైలారం రంజిత్ రెడ్డికి తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో వ్యవసాయ పనుల కోసం ఆధునిక డ్రోన్ పరికరాన్ని బ్యాంకు మేనేజర్ నారాయణ అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ నారాయణ మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో సాంకేతికతను విస్తృతంగా వినియోగించు కునేందుకు తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎల్లప్పుడూ రైతులకు అండగా నిలుస్తోందన్నారు. వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహించేందుకు బ్యాంకు ద్వారా వివిధ రకాల రుణ సదుపాయాలు అందిస్తున్నామని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకుని ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని సూచించారు. డ్రోన్ వినియోగం ద్వారా ఎరువులు, పురుగుమందుల పిచికారీ తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో, సమర్థవంతంగా నిర్వహించవచ్చని తెలిపారు. దీంతో శ్రమ, సమయం ఆదా కావడంతో పాటు పంటల దిగుబడి పెరిగి రైతుల ఆదాయం కూడా మెరుగు పడుతుందన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడం ద్వారా వ్యవసాయం మరింత లాభదాయకంగా మారుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతు మైలారం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ గ్రామీణ బ్యాంకు అందించిన సహకారం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో డ్రోన్ సేవలను ఇతర రైతులకు కూడా అందిస్తూ, గ్రామంలోని రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించేలా కృషి చేస్తానని చెప్పారు. వ్యవసాయ అభివృద్ధే లక్ష్యంగా రైతులకు అవసరమైన ఆర్థిక సహాయం, పంట రుణాలు, వ్యవసాయ యంత్రాల కొనుగోలుకు ప్రత్యేక రుణాలు అందిస్తూ తెలంగాణ గ్రామీణ బ్యాంకు రైతు సంక్షేమానికి తోడ్పాటునందిస్తోందని బ్యాంకు అధికారులు తెలిపారు.





# డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో సమగ్ర ఆరోగ్య శిబిరం

## ఐసీటీసీ ఆధ్వర్యంలో హెచ్ఐవీ కౌన్సెలింగ్, స్క్రీనింగ్ పరీక్షలు

### సీజనల్ వ్యాధుల గుర్తింపునకు రక్త పరీక్షలు.. నివారణపై వైద్య బృందం అవగాహన

**ఎల్లారెడ్డి జనం సాక్షి జూలై 21 :** ఎల్లారెడ్డి పట్టణంలోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సమగ్ర ఆరోగ్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో ఐసీటీసీ ఆధ్వర్యంలో హెచ్ఐవీ కౌన్సెలింగ్, స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడంతో పాటు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర సీజనల్ వ్యాధులను గుర్తించేందుకు రక్త పరీక్షలు చేపట్టారు. వర్షాకాలంలో అంటువ్యాధులు వేగంగా వ్యాపించే అవకాశాల నేపథ్యంలో వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత, దోమల నివారణ చర్యలు, జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించడం, సకాలంలో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం వంటి అంశాలపై వైద్య బృందం కాలనీవాసులకు విస్తృతంగా అవగాహన కల్పించింది. అలాగే శిబిరానికి హాజరైన వారికి అవసరమైన వైద్య సలహాలు, ఆరోగ్య సూచనలు అందించింది. ఈ ఆరోగ్య శిబిరంలో ఐసీటీసీ కౌన్సిలర్ గోపాల్, ఓఆర్‌డబ్ల్యూ సరిత, రోజా, పీఈ తబస్సుమ్, ఏఎన్ఎమ్ స్వప్న, ఆశా వర్కర్ శోభా తదితరులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

# కల్లుగీత కార్మికుల హక్కుల కోసం బస్సు యాత్రను జయప్రదం చేయాలి

**కామారెడ్డి, జూలై 21 (జనంసాక్షి):** కల్లుగీత వృత్తిరక్షణ, కార్మికుల హక్కుల సాధన కోసం ఆగస్టు 2 నుంచి వరకు చేపట్టనున్న చైతన్య బస్సు యాత్రను విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు సైదా గౌని వెంకట్ గౌడ్ కోరారు. కల్లుగీత కార్మికుల హక్కుల పరిరక్షణ, ఉపాధి భద్రత, సంక్షేమ పథకాల సమర్థ అమలు, జీవనోపాధి సమస్యల పరిష్కారం కోసం చేపట్టనున్న బస్సు యాత్రను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది కల్లుగీత కార్మికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కార్మికులకు ఉపాధి అవకాశాలు పెంచడంతో పాటు ప్రమాద బీమా, ఆరోగ్య భద్రత, పెండింగ్ సంక్షేమ నిధుల విడుదల, గీత కార్మిక సహకార సంఘాల బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నిర్వహిస్తున్న బస్సు యాత్రలో ప్రతి గీత కార్మికుడు, సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్మికుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి గీత కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ గౌడ్, నారా గౌడ్, రాజా గౌడ్, శంకర్ గౌడ్, రామ గౌడ్, అంజా గౌడ్, శ్రీనివాస్ గౌడ్, దేవరాజ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవల నాణ్యత పెంపే లక్ష్యం : కలెక్టర్ కోయ శ్రీహర్ష

అలవడేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు.గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలిలిను పరిశీలించిన కలెక్టర్ బోధన, విద్యార్థుల హాజరు,అందుబాటులో ఉన్న మౌలిక వసతులను పరిశీలించి విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు.కమాన్‌పూర్ మండలంలో నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన అనంతరం, మిగిలి ఉన్న చిన్నచిన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి లిలి2026 ఆగస్టు 1వ తేదీ నుంచి కొత్త భవనం నుంచే తహసీల్దార్ కార్యాలయ కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాల నిలిలి సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్,ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి దశను కచ్చితత్వంతో అమలు చేయాలని ఆదేశించారు. పెంచికల్‌పేట్ గ్రామంలోని సింగరేణి భూములను లిలి పరిశీలించిన కలెక్టర్, భూ వివాదాల పరిష్కారం కోసం అసిస్టెంట్ డైరెక్టర్ (ల్యాండ్ సర్వే) ఆధ్వర్యంలో సమగ్ర భూ సర్వే నిర్వహించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.కమాన్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నిలిలి ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ లేబర్ రూమ్,వ్యాక్సినేషన్ విభాగాన్ని పరిశీలించారు. ఆసుపత్రి పనితీరును మెరుగుపరచడంతో పాటు ఓపీ సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని ఆరోగ్య సూచికలను నిర్దేశిత ప్రమాణాల మేరకు అమలు చేయాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. లిలిస్టాఫ్ డయేరియా కార్యక్రమంలిలి, లిలిఎన్‌సీడీ (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్)లిలి కార్యక్రమాలను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.రామగిరి మండలంలో నిర్మాణంలో ఉన్న లిలినూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్నిలిలి పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.రామగిరి మండలంలోని లిలిమేడిపల్లి గ్రామ శివారులో ప్రతిపాదిత ఇండస్ట్రియల్ పార్క్ స్థలాన్నిలిలి పరిశీలించిన కలెక్టర్, పారిశ్రామిక పార్కుకు సంబంధించిన లిలిఫెన్సింగ్



పనులు,అప్రోచ్ రోడ్డు నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో కమాన్ పూర్ తహసీల్దార్ వాసంతి,రామగిరి తహసీల్దార్ సుమన్ ,ఎంపీడీఓ శైలజారాణి,ఈ ఈ పంచాయతీరాజ్ అధికారి వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ లు వరలక్ష్మి, జగదీశ్,రామగిరి,తదితర అధికారులు పాల్గొన్నారు.

## చింతకుంట విజయ రమణారావుకు మంత్రి హోదా



సుల్తానాబాద్,జూలై 21(జనంసాక్షి) :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు మంత్రి హోదా దక్కింది.మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ సంజయ్,జజూ అధికారిక మంత్రి హోదా జీవో ఉత్తర్వులను జారీ చేశారు.చింతకుంట విజయ రమణారావు చేస్తున్నటువంటి పలు కార్యక్రమాలు,అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరు, మంత్రి హోదా కల్పిస్తున్నట్లు,మంత్రి హోదాకు తగ్గట్లు ప్రోటోకాల్ తో పాటు మర్యాదలు ఉంటాయని పేర్కొన్నారు.దీంతో నియోజకవర్గ పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సవాలు వ్యక్తం అవుతున్నాయి.

## రైతులు ప్రత్యామ్నాయ పంటలవైపు మళ్లాలి

**- ఎల్‌నినో ప్రభావంపై ఏఈఓ రమేష్ అవగాహన**



కొనరావుపేట(జనంసాక్షి):

కొనరావుపేట మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అగ్రికల్చర్ ఆఫీసర్ దుర్గరాజు ఏఈఓ రమేష్ ఆధ్వర్యంలో గ్రామపంచాయితి కార్యాలయం ఆవరణలో ఎల్‌నినో ప్రభావం తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులు పండించాల్సిన పంటలు, ప్రభుత్వ సబ్సిడీలపై అవగాహన కల్పించడం జరిగింది. వీబీజీరాంజీ పథకంలో భాగంగా చేయాల్సిన భూగర్భ జలాలను పెంచే నిర్మాణాలు అయిన ఇంకుడు గుంత, ఫారంపాండ్, బోర్ వెల్ రీఛార్జీ పిట్, మ్యాజిక్ డ్రైన్ వంటి నిర్మాణాలను అందుకు వచ్చే ప్రోత్సాహకాలను ప్రజలకు వివరించడం జరిగింది. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామసభకు హాజరైన ప్రజలకు వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ మస్కూరికాశీరాం పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ, ఒఔఓ సరిత, ఆశా వర్కర్ లు, అంగన్వాడీ టీచర్లు, రైతులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రవైద్యశిబిరం




రామడుగు(జనంసాక్షి):

అంతర్జాతీయ సేవా సంస్థ లైన్స్ క్లబ్ రాజరాజేశ్వరి లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆస్పత్రి సహకారంతో వెదిరలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని రీజియన్ టు చైర్మన్ ఆర్ ఎస్ పి రెడ్డి క్లబ్ నిర్వాహకులను అభినందించారు మంగళవారం రామడుగు మండలం వెదిర గ్రామంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 40 మంది పాల్గొనగా 18 మందికి కంటిశస్త్ర చికిత్సలు అవసరం ఉన్నందున సాయంత్రం వారిని రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు బుధవారం వారికి కంటి ఆపరేషన్ నిర్వహిస్తారు ఈ కార్యక్రమంలో రేకుర్తి కంటి ఆసుపత్రి టెక్నీషియన్ బొంతల ప్రభాకర్,క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బండ కిషన్ రెడ్డి, వెల్పుల బాలకృష్ణ రావు, రీజియన్ టు కార్యదర్శి ఫాస్ట్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి, క్లబ్ సభ్యులు రాళ్ల బండి గోపాలరెడ్డి, గుండేటి రామచంద్రం, వేముల మహిపాల్ రెడ్డి, దువ్వంతుల మునీందర్ రెడ్డి, పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యం పై దాడిని ఖండించాలి

**- కేంద్ర విద్యా శాఖ మంత్రిని తక్షణమే భర్త రఫ్ చేయాలి**

**- తుమ్మడి హట్టి వద్ద ప్రభుత్వం డ్యాం నిర్మాణం పూర్తి చేయాలి**

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**

పెద్దపల్లి,జూలై 21(జనంసాక్షి) :

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థ పై దాడిని ఖండించాలని, నీట్ పరీక్ష రద్దుకు కారణమైన కేంద్ర విద్యా శాఖ మంత్రినీ వెంటనే బర్తరఫ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం తుమ్మడి హట్టి వద్ద డ్యామ్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం రోజున పెద్దపెల్లి జిల్లా సిపిఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం రోజున దేశ రాజధాని ఢిల్లీలో నీట్ పరీక్ష లీక్ చేసిన దోషులను శిక్షించాలని విద్యార్థులు, మేధావులు జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తుంటే వారిపై దాడిని సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందని,విద్యార్థులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదని, బిజెపి ప్రభుత్వం నీట్ లీకేజీ పై కేంద్ర విద్యాశాఖమంత్రి నీ వెంటనే మంత్రివర్గంలో నుండి బర్తరఫ్ చేయాలని ప్రధానిమోదీని డిమాండ్ చేశారు. పెద్దపెల్లి, భూపాలపల్లి జిల్లాలకు తలాపున గోదావరి ఉన్న రైతులకుసాగునీటికి, ప్రజలకు త్రాగునీటికి కష్టాలు తప్పడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉమ్మడి హట్టి వద్ద డ్యామ్ నిర్మాణం పూర్తి చేసి రైతులకు సాగునీటిని అందజేయాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్రాల్లోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ఆగస్టు నెలలో సిపిఐ ఆధ్వర్యంలో పాదయాత్రను చేపడుతున్నామని, సెప్టెంబర్ నెలలో చలో ఢిల్లీ విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.అనంతరం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ మాట్లాడుతూ జిల్లాలో పార్టీ పటిష్టతకు కలిసికట్టుగా కృషి చేయాలని,కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం చేస్తున్న బ్రాహ్మణ కాండకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహ కార్యదర్శి గోశిక మోహన్, కార్యవర్గ సభ్యులు గౌతమ్ గోవర్ధన్, కే.కనకరాజ్, తాళ్లపల్లి మల్లయ్య, కోడం స్వామి,తాళ్లపల్లి లక్ష్మణ్, మార్కాపురి సూర్య తదితరులు పాల్గొన్నారు.




# కాళేశ్వరం నీళ్లు ఉమ్మడి జిల్లాకు ఏనాడు అందలేదు

**- కాల్వ శ్రీరాంపూర్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు**

**- హుజురాబాద్, జమ్మికుంట, నుండి గోదావరిఖని వెళ్లే బస్సును ప్రారంభించిన**

**- ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు**

పెద్దపల్లి,జూలై 21(జనంసాక్షి) :

గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లను కేవలం మెదక్, గజ్వేల్ జిల్లాల కోసమే ఉపయోగించుకుందని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చుక్క నీళ్లు కూడా ఇవ్వలేదని తెలంగాణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలో మల్యాల, తారుపల్లి, మీర్జంపేట, కాల్వ శ్రీరాంపూర్ గ్రామాల్లో ఐదు కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు.మల్యాల శివారులో నక్కల ఓర్రెపై బ్రిడ్జి 50 లక్షల నిధులతో,మీర్జాంపేట – తారుపల్లి మధ్య బ్రిడ్జి ఒక కోటి 55 లక్షలు నిధులతో,వ్యవసాయ మార్కెట్ భవనం ఒ ప్రహరీ నిర్మాణం కొరకు ఒక కోటి 50 లక్షలు, మీర్జాంపేటలో మహిళా భవనం నిర్మాణానికి 10 లక్షల నిధులతో, సిసి రోడ్డు 10 లక్షల నిధులతో, తారుపల్లిలో జిపి ప్రహరీ నిర్మాణానికి 20 లక్షల నిధులతో కల్వర్టు నిర్మాణానికి 15 లక్షల నిధులతో పాఠశాల ప్రహరీ 23 లక్షల నిధులతో కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రహరీ గోడ 40 లక్షల నిధులతో ప్రభుత్వ విప్ విజయ రమణారావు శంకుస్థాపనలు చేశారు.ఎల్ నినో ప్రభావం వల్ల రాబోయే రోజుల్లో నీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండటానికి రైతులు ముందస్తు జాగ్రత్తగా ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచించారు.4 ఎకరాల పొలం ఉన్న రైతులు 2 ఎకరాల్లో వరి, మిగతా భూమిలో నువ్వులు, కంది, పొద్దుతిరుగుడు లేదా వేరుశనగ వంటి పంటలు సాగు చేయాలని కోరారు.రాష్ట్రంలో ప్రస్తుతం 24 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని స్పష్టం చేశారు. డి ఏ పి కి బదులుగా సూపర్, నానో ఎరువులు వాడటం పంటలకు ఎంతో లాభదాయకమని సూచించారు. 'ఎల్ నినో' ప్రభావంతో వర్షాలు తగ్గే అవకాశం ఉన్నందున, రైతులు వరితో పాటు ఆరుతడి పంటలు కూడా సాగు చేయాలని పిలుపునిచ్చారు. హుజ్రాబాద్ జమ్మికుంట నుంచి గోదావరిఖనికి వెళ్లే ఆ బస్సులు ప్రారంభించారు. ఈ బస్సు మండలంలోని ఇదిలాపూర్, పెద్ద రాత్ పల్లి, కాల్వ శ్రీరాంపూర్, మొట్లపల్లి, మిర్జాంపేట, కిష్టంపేట తదితర గ్రామాల నుంచి జమ్మికుంట చేరుకుంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రం రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, తహసిల్దార్ రాపెల్లి రాముడు, ఏ వో సంధ్య కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజానవేనా సదయ్య, తూముల మనోహర్ రావు, ఎండీ మునిర్ ,ఆయా గ్రామాల సర్పంచులు, మార్కెట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి

## అధికారులతో సమీక్షలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 21: జనం సాక్షి** నిజామాబాద్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని శాసనమండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఆయన నగర అభివృద్ధిపై కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ట్రాఫిక్ ఇబ్బందులు, అభివృద్ధి పనులు, తాగునీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ పనులు తదితర అంశాలపై చర్చించి సూచనలు చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నగరంలోని అన్ని ప్రధాన మార్గాలలో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలని అన్నారు. అవసరమైన చోట వన్ వే అమలు చేయాలని, యూటర్న్ ల వద్ద ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద రోడ్డు భద్రత నిబంధనలు పక్కగా పాటించేలా వాహన చోదకులకు అవగాహన కల్పిస్తూ, ట్రాఫిక్ రూల్స్ ను పక్కాగా అమలు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. కాగా, ఆయా ప్రాంతాలలో రోడ్లపై ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చివేయించాలని చెడిపోయిన రహదారులకు మర మ్మత్తులు చేయించాలని ఆదేశించారు. ప్రస్తుత వర్షాకాలంలో గుంతల వల్ల ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉన్నందున ఈ పనులకు తక్షణమే చేపట్టాలని సూచించారు. శిథిలావస్థకు చేరిన పురాతన వాటర్ ట్యాంకులను కూల్చి వేయించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. పూలాంగ్ చౌరస్తా, ఓల్డ్ ఎల్ఐసి చౌరస్తా తదితర ముఖ్య కూడళ్ళ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులకు అవకాశం లేకుండా సర్కిళ్లను వెడల్పు చేయాలని అన్నారు. ప్రజల సౌకర్యార్థం చేపట్టిన సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ భవన సముదాయాల పనులను, కళాభారతి భవన నిర్మాణ పనులను వేగవంతం చేయించి యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయించాలని సూచించారు. తాగునీటి సరఫరా లో ఇబ్బందులు ఏర్పడకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని, ఎల్లమ్మ గుట్టలో మంచినీటి ట్యాంకును నిర్మించాలని సూచించారు. రింగ్ రోడ్డు ప్రతిపాదనలు రూపొందించాలని ఇంటింటికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్లు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురి కాకుండా వాటి పరిరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నగర మేయర్ ఉమారాణి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు అదనపు కలెక్టర్ భుజంగరావు, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# వజ్జేపల్లి తండాలో 100% సర్ ప్రక్రియ పూర్తి

## సర్పంచ్ సంధ్య-విజయ్ కుమార్

**సదాశివనగర్,జూలై21 (జనంసాక్షి):**
సదాశివనగర్ మండలంలోని వజ్జేపల్లి తండాలో పోలింగ్ బూత్ నం.12 పరిధిలో సర్ ప్రక్రియను 100 శాతం విజయవంతంగా పూర్తి చేయడం గర్వకారణమని తండా సర్పంచ్ సంధ్య-విజయ్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి ఓటరే మూలస్తంభమని, ప్రతి అర్హుడైన వ్యక్తి ఓటరు జాబితాలో పేరు నమోదు కావడం, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.వజ్జేపల్లి తండాలో సర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో కృషి చేసిన సంబంధిత అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలకు అభినందనలు తెలిపారు. ముఖ్యంగా పోలింగ్ బూత్ నం. 12లో సర్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయడంలో విశేషంగా కృషి చేసిన ఫిర్యాకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ, వారి సేవలను కొనియాడారు. ఈ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ సర్పంచ్ ధన్యవాదాలు తెలిపారు.

# సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి

**పిట్లం జూలై 21(జనం సాక్షి)**
పిట్లం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి బాపూలే బీసీ సంక్షేమ వసతి గృహాన్ని మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి మురళి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన హాస్టల్ లోని స్టోర్ రూమ్, కిచెన్ రూమ్ ను పరిశీలించారు. విద్యార్థులకు వండుతున్న వంటకాలు, నిలువల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారాన్ని అందించాలి మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని అని అన్నారు. వర్షాకాలం కారణంగా అంటూ వ్యాధులు త్వరగా వ్యాపిస్తాయి అందుకే పాఠశాల చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బలరాం, మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# జన జాగరణ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**పిట్లం జూలై 21(జనం సాక్షి)**
పిట్లం మండల కేంద్రంలోని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో బాలురు ఉన్నత పాఠశాల లో మండల విద్యాధికారి దేవి సింగ్ జన జాగరణ యాత్ర పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల మేని పోస్ట్ లో చెప్పిన విధంగా సి పి ఎస్ ను తొలగించి ఓపిఎస్ ను ప్రవేశపెట్టాలని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు స్థిత ప్రజ్ఞ ఆధ్వర్యంలో జరుగుతున్న జన జాగరణ యాత్ర అధిక సంఖ్యలో పాల్గొని ఆగస్టు 23న భారీ బహిరంగ సభకు ఉద్యోగ ఉపాధ్యాయులు అందరూ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్సిపిఎస్ఈయు జిల్లా ఉపాధ్యక్షుడు బాల్ సింగ్, పిట్లం మండల కోశాధికారి రామకృష్ణ, ప్రకాష్, నారాయణ, టిపిటిఎఫ్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు కృష్ణమూర్తి, పి ఆర్ టి యు మండల అధ్యక్షులు బన్సీలాల్, యుటిఎఫ్ మండల అధ్యక్షులు బసవయ్య, జనరల్ సెక్రెటరీ కృష్ణ, మండల ఉపాధ్యక్షులు అందరూ పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఏఈని కలిసిన బీజేపీ నాయకులు

## ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలి: సుభాష్



**పెద్ద కొడప్గల్ జూలై 21 (జనంసాక్షి):**
రైతులకు ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు సుభాష్ తెలిపారు. మంగళవారం పెద్ద కొడప్గల్ నూతన ఏఈ శ్రీనివాస్‌ను బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు సుభాష్ మాట్లాడుతూ... మండలంలో విద్యుత్ సమస్య అధికంగా ఉందని తెలిపారు. ఏఈ సానుకూలంగా స్పందిస్తూ.. త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది, బీజేపీ నాయకులు కృష్ణ పంతులు, సంజీవ్ పటేల్, హన్మండ్లు, నాందేవ్, తానాజీ రావు, మోహన్, అశోక్, ధర్మేంద్ర, తదితరులు ఉన్నారు.

# ఇంటింటి ఆరోగ్య సర్వేకు సన్నాహాలు పూర్తి

## బాన్సువాడలో అవగాహన సదస్సు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 21 (జనం సాక్షి )**
కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న ఇంటింటి ఆరోగ్య సర్వేను విజయవంతంగా నిర్వహించేందుకు బాన్సువాడ ఏరియా ఆసుపత్రిలో బుధవారం వైద్య, ఆరోగ్య సిబ్బందికి ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డా. వెంకట్ ముఖ్య అతిథిగా హాజరై సర్వే నిర్వహణ విధానం, సమాచార సేకరణ పద్ధతులు, ప్రజలతో సమన్వయం సాధించే విధానంపై సిబ్బందికి మార్గదర్శకాలు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం నుంచి పట్టణంలో ఆరు రోజులపాటు ఇంటింటి ఆరోగ్య సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యుల ఆరోగ్య వివరాలను నమోదు చేయడంతో పాటు, దీర్ఘకాలిక వ్యాధులు, గర్భిణీలు, వృద్ధుల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు చెప్పారు. సేకరించిన సమాచారాన్ని డిజిటల్ హెల్త్ రికార్డుల్లో నమోదు చేసి భవిష్యత్తులో మరింత మెరుగైన వైద్య సేవలు



అందించేందుకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.సర్వే బృందాలకు ప్రజలు సహకరించాలని, అవసరమైన ఆరోగ్య వివరాలు, ఆధార్ కార్డు సిద్ధంగా ఉంచాలని ఆయన కోరారు. ఈ సర్వే ద్వారా ప్రభుత్వ ఆరోగ్య పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. విజయ్ భాస్కర్, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# తిమ్మాజివాడలో "ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్" అవగాహన కార్యక్రమం

**సదాశివనగర్ జూలై 21 (జనంసాక్షి):**
విద్యార్థులకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందించడమే లక్ష్యంగా కామారెడ్డి జిల్లా ఫుడ్ సేఫ్టీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం తిమ్మాజివాడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో "ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ జి. విక్రమ్, ల్యాబ్ టెక్నీషియన్ తిరుపతి పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం తయారీ విధానాలను పరిశీలించారు. వంట సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు ఆహారాన్ని పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేసి కప్పి ఉంచాలని, స్వచ్ఛమైన తాగునీటిని ఉపయోగించాలని, వంటగదిని ఎల్లప్పుడూ శుభ్రంగా నిర్వహించాలని సూచించారు.అనంతరం "ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్" వాహనంలో ఏర్పాటు చేసిన మొబైల్ ల్యాబ్ ద్వారా పాలు, పసుపు వంటి నిత్యావసర ఆహార పదార్థాల్లో కల్తీని గుర్తించే పరీక్షలను ల్యాబ్ టెక్నీషియన్ తిరుపతి ప్రత్యక్షంగా ప్రదర్శించారు. కల్తీ ఆహార పదార్థాల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు,



నాణ్యమైన ఆహారాన్ని గుర్తించే విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొని ఆహార భద్రతకు సంబంధించిన పలు సూచనలు తెలుసుకున్నారు. అధికారులు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు.




## ఎన్‌టీపీసీ-రామగుండం పదివేల మంది విద్యార్థులకు.. నోట్‌బుక్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
ఎన్‌టీపీసీ రామగుండం కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కార్యక్రమాల కింద పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఒక పెద్ద నోట్‌బుక్ పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టింది. ఈ కార్యక్రమంలో, సుమారు 41,000 నోట్‌బుక్స్, సుమారు ?15 లక్షల విలువ కలిగినవి, రామగుండం, అంతర్గాన్, పాలకుర్తి, కామన్పూర్ నాలుగు మండలాల్లోని 127 ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాలలు చదువుతున్న సుమారు 10,000 విద్యార్థులకు పంపిణీ చేయబడతాయి. పంపిణీ కార్యక్రమపు మొదటి దశను 2026 జూలై 21న రామగుండం మండలంలో అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళా సమితి (డిఎంఎస్) అధ్యక్షురాలు శ్రీమతి రాఖీ సమంత హాజరయ్యారు. రామగుండం మండలి విద్యా అధికారి (ఎంఈఓ) జింకా మల్లేశం, దీప్తి మహిళా సమితి పదవీబంధిత సభ్యులు, వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సమ్మేళనాన్ని సమస్యలు చెబుతూ ప్రసంగించిన సమాన్యులు ఎన్‌టీపీసీ రామగుండం సుస్థిరతను ప్రశంసించారు.

## కేటీఆర్ ను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



**చొప్పదండి, జూలై 21(జనం సాక్షి ):**
మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా చొప్పదండి పట్టణం నుండి వెళుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు బీఆర్ఎస్ నాయకులు పట్టణంలో ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంచిర్యాల జిల్లాలోని లక్షేటి పేట పట్టణంలో నిర్వహించిన రైతు సదస్సుకు వెలుతూ చొప్పదండి పట్టణంలో ఒకసారి ఆగిపోవాలని అడగగానే ఆగినందుకు కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### శిథిలావస్థకు చేరిన రుద్రంగి బస్టాండ్

## కనీస సౌకర్యాల కరువు





**రుద్రంగి జూలై 21 (జనం సాక్షి)**
సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ శిథిలావస్థకు చేరింది.ప్రయాణికులకు కూర్చోవడానికి లేదు, మరుగుదొడ్లు లేవు,మంచినీటి సౌకర్యం అసలే లేదు. పైకప్పు పెచ్చులూడి పడుతుండగా,వర్షం వస్తే నిలబడటానికి కూడా వీలు లేని దుస్థితి నెలకొంది.రోజుకు వందలాది మంది ప్రయాణికులు,విద్యార్థులు ఈ బస్టాండ్ నుండి రాకపోకలు సాగిస్తున్నారు.కనీస సౌకర్యాలు లేక మహిళలు,వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో లైటింగ్ లేక చీకటిగా ఉండటంతో ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఈ సమస్యపై ఇటీవల రుద్రంగికి వచ్చిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి నూతన బస్టాండ్ కు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇట్టి హామీని తొందరలోనే నెరవేర్చి నూతన బస్టాండ్ కు నిధులు మంజూరు చేసి బస్టాండ్ ను నిర్మించి ప్రయాణికులకు, విద్యార్థులకు,మహిళలకు వృద్ధులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, అంతవరకు ప్రయాణికులు తాత్కాలిక వసతులు బాత్రూంలు ,విద్యుత్తు సౌకర్యం, త్రాగునీరు కల్పిస్తే ప్రయాణికులకు ఇబ్బందులు ఉండవని స్థానిక ప్రజా ప్రతినిధులు వెంటనే వాటిని కల్పించాలని గ్రామస్తులు ప్రయాణికులు కోరుతున్నారు.



## ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలి

**చొప్పదండి, జూలై 21 (జనం సాక్షి ):**
వర్ష భావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాగ్యలక్ష్మి పిలుపునిచ్చారు.చొప్పదండి రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా ఎలినో ప్రభావంతో నెలకొన్న వాతావరణ పరిస్థితులపై , వర్షాభావ పరిస్థితుల గురించి రైతులకు అవగాహన కల్పిస్తూ ఏర్పాటుచేసిన ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎలినో ప్రభావం వలన మండలంలో తక్కువ వర్షపాతం నమోదు అయినదని, గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి రైతులు నాట్లు వేసుకుంటున్నారు కానీ ఈ వర్షపాతం వరి సాగుకు సరిపోదని, రైతులు గమనించి వరి సాగు తక్కువగా చేసుకోవాలని వరినాట్లు కాకుండా ఆరుతడి పంటల వైపు వెళ్లాలని తెలిపారు. నీరు తక్కువగా అవసరమయ్యే పంటలు అయినట్టి అపరాలు పెసర,కంది, నూనెగింజ పంటలు, కూరగాయలు లాంటి ఆరుతడి పంటలు వరి పంటకు బదులుగా ప్రత్యామ్నయ పంటల సాగు పై రైతులు దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం మండలం లోని విత్తన, ఎరువుల డీలర్ల గోదాంలో. తనిఖీ చేసిరైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని డీలర్లకు ఆదేశించారు. సమావేశంలో ఏడిఏ ప్రియదర్శిని మండల వ్యవసాయ అధికారి మమత , ఏ ఈ ఓ లు రమ్య జోత్స్నా, సంపత్ , అధికారులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## వర్షాలు సమృద్ధిగా కురవాలని ఎడపల్లిలో గ్రామ దేవతలకు జలాభిషేకం

**ఎడపల్లి, జూలై 21 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండల కేంద్రంలో గత రెండు రోజులుగా వర్షాల కోసం చేస్తున్న పూజలు సోమవారం గ్రామదేవతలకు జలాభిషేకం నిర్వహించడంతో ముగిసాయి. గ్రామ అభివృద్ధి కమిటీ గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన సప్తహ 24 గంటల పాటు కొనసాగి జలాభిషేకం అనంతరం విరమించారు. అడేపల్లి శ్రీరామ మఠం వ్యవస్థాపకులు జయరాం మహారాజ్ గ్రామ పురోహితులు సాంబ మహారాజ్ ల మంత్రోచ్చారణల మధ్య గ్రామస్తులు సమిష్టిగా శ్రీ రామనామం జపిస్తూ ఎంతో భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా ఉండడంతో పాటు పాడిపంటలు బాగా పండాలని ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో జీవించాలని దేవుళ్లను కోరుకుంటూ గ్రామస్తుల సమిష్టి కృషితో ఈ కార్యక్రమం విజయవంతమైందని గ్రామ సర్పంచ్ కందగట్ల రాంచందర్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పోల మల్కారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కందగట్ల అంబయ్య, గ్రామ సర్పంచ్ కందగట్ల రాంచందర్, ఉప సర్పంచ్ మచ్కూర్ గంగాధర్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పోల మల్కారెడ్డి, ప్రతినిధులు బంజ కామప్ప, కరణం శంకర్ రావు, జనగం మోహన్ రెడ్డి, కట్కం పెద్ద సాయిలు, కల రాజేశ్వర్, నాయుడు పోతన్న, మాణిక్ ఎల్లయ్య యాదవ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ మాణిక్ రజిత యాదవ్, గుంజరి రెడ్డి, న్యావనంది సుభాష్, న్యావనంది గోపాల్, కంజర్ వినాయక్ రాజు, కంజర్ రామకృష్ణ, దూస గంగాధర్, రాజిరెడ్డి, జోగ్గరి మోహన్, గంగారెడ్డి, పేట గంగాధర్, దేరడి అబ్బ రెడ్డి, కంజర్ నాని, కట్కం సుధాకర్, వార్డు మెంబర్ కట్కం అరుణ్, మాణిక్యం, జక్కలి నగేష్, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.



## పాతర్లపల్లిలో 'భూ భారతి-రీ సర్వే ' అవగాహన సదస్సు

### హాజరైన అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ,మండల అధికారులు

ఇల్లందకుంట 22 (జనంసాక్షి)
ఇల్లందకుంట మండల పరిధిలోని పాతర్లపల్లి గ్రామంలో స్థానిక గ్రామ సర్పంచ్ బైరెడ్డి వెంకటరమణ రెడ్డి అధ్యక్షతన భూ భారతి రీ సర్వే పై గ్రామసభ ప్రత్యేక అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించే భూ రీ-సర్వే ద్వారా సరిహద్దు తగాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. పారదర్శకమైన భూ రికార్డుల ప్రక్షాళనతో ప్రతీ రైతుకూ తమ భూములపై స్పష్టమైన హక్కులు లభిస్తాయని, రైతులు ఈ ప్రక్రియకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. అనంతరం రైతుల సందేహాలను అధికారులతో చర్చించి నివృత్తి




చేశారు.ఈ అవగాహన సదస్సులో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తేజస్విని, ఆర్‌డిఓ జల కుమారి ఏడి ఎంపిడిఓ, విజయ్ కుమార్, ఎంఆర్ఓ మనోజ్ కుమార్,సర్వేయర్లు, జీపీఓ ఏఈఓ పంచాయతీ కార్యదర్శి ఉప సర్పంచ్ చల్లూరి కుమార్, వార్డు సభ్యులు కోడం నవీన్, మొగిలి, రోహిణి, అఖిలలతో పాటు గ్రామ రైతులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు.

## డీసీఎం వ్యాన్ ట్రాక్టర్ ను ఢీ కొట్టిన ఘటనలో ఒకరు మృతి ఒకరికి గాయాలు







**మల్యాల జూలై 21 (జనం సాక్షి)** ముత్యంపేట గ్రామ శివారులోని మా ఇంటి భోజనం హోటల్ సమీపంలో ఎన్‌హెచ్-563 జగిత్యాల కరీంనగర్ ప్రధాన రహదారిపై మంగళవారం ఉదయం 5 గంటల సమయంలో డీసీఎం వ్యాన్ ట్రాక్టర్ ను వెనుక నుండి ఢీ కొట్టిన ఘటనలో పోచయ్య అనే వ్యక్తి మృతి చెందగా, రాజ్ మహమ్మద్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. కరీంనగర్ వైపు నుండి జగిత్యాల వైపు వెళు_న్న డీసీఎం వ్యాన్ నెం.ఎంహెచ్ 26 సిహెచ్ 3656 ను డ్రైవర్ కృష్ణ శంకర్ బల్వంతపూర్ గ్రామం నుండి జగిత్యాల వైపు మామిడి కట్టెల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ నెం ఏపీ 15 వై 3755 ట్రాలీ నెం.ఏపీ 15 యు 1801 ను వెనుక నుండి ఢీకొట్టగా ట్రాక్టర్ డ్రైవర్ పక్కన కూర్చున్న మానేపల్లి పోచయ్య (45)రోడ్డుపై పడిపోగా డీసీఎం వ్యాన్ అతని పై నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు,డీసీఎం వ్యాన్‌లో ప్రయాణిస్తున్న రాజ్ మహమ్మద్ (వెల్గటూర్) గాయపడగా వెంటనే 108 అంబులెన్స్ ద్వారా జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య మానేపల్లి విజయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డీసీఎం వ్యాన్ డ్రైవర్ కృష్ణ శంకర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు. రహదారులపై వాహన దారులు వేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

## నీట్ ఫలితాల్లో సత్తా సాటిన రేపాక విద్యార్థిని

**ఇల్లంతకుంట జులై 21(జనంసాక్షి )**
ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామానికి చెందిన రొండ్ల శ్రీషా రెడ్డి ఇటీవల ప్రకటించిన నీట్ ఫలితాల్లో అల్ ఇండియా క్యాటగిరిలో5000 వేల ర్యాంక్.. స్టేట్ క్యాటగిరిలో 2000వేల ర్యాంక్ మూడో ప్రయత్నంలోనే సత్తా చాటడంతో తల్లిదండ్రులు మహేందర్ రెడ్డి, విజయ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు శ్రీషా రెడ్డిని అభినందనలు తెలియజేసారు.



## మండలం కు చెందిన ఇద్దరు వ్యక్తులు మృతి

**ముస్తాబాద్ జులై 20 (జనం సాక్షి)**
రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన విషాదకర సంఘటనముస్తాబాద్ చోటుచేసుకుంది. మండలం బందనకల్ గ్రామానికి చెందిన తుపాకుల సాయి సోమవారం పని నిమిత్తం తన బైక్ పై సిద్దిపేట వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో బచ్చాయిపల్లె గ్రామం సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న మద్దికుంటకు చెందిన మల్లేశం అనే వ్యక్తి, సాయి బైక్ రెండు బలంగా ఢీ కొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సాయి అక్కడికక్కడే మృతి చెందాడు. మల్లేశం చికిత్స పొందుతూ మంగళవారం నేడు మృతి చెందాడు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సీఎంఆర్ చెక్కులను అందించిన బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

**బోధన్, జూలై 21 ( జనంసాక్షి ) :**
బోధన్ మండలం పెగడాపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు మంగళవారం బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్, గ్రామ సర్పంచ్ మద్ది రచన సుదర్శన్, ఉప సర్పంచ్ షబ్బీర్, 7వ వార్డు మెంబర్ మంద సోని, గ్రామ అభివృద్ధి కమిటీ నాయకులు మంద నాగరాజు, పోత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వర్షాలు సమృద్ధిగా కురవాలని ధర్మపురి క్షేత్రంలో వరుణ యాగంరైతులు, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





**ధర్మపురి జగిత్యాల జిల్లా జూలై 19(జనంసాక్షి) :**
రాష్ట్రంలో వర్షాభావ నేపథ్యంలో వర్షాలు కురిసి రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో వరుణ యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు.
ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల్లో వచ్చిన మార్పుల కారణంగా ఈ ఏడాది వర్షాలు ఆలస్యం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో సకాలంలో వర్షాలు కురియాలని ధర్మపురి క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు మంత్రి తెలిపారు.రాష్ట్ర ప్రజలు రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి లక్ష్యం అని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. వారి ఆలోచనలకు అనుగుణంగా ధర్మపురి క్షేత్రంలో వర్షాల కొరకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందుకు సహకరించిన ఆలయ సిబ్బందికి అర్చకులకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

## ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో.. -అతిథి అధ్యాపకుల నీ అమ్మకానికి దరఖాస్తులు ఆహ్వానం..




**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టుల నియామకం కోసం దరఖాస్తులు కోరుతున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ జై కిషన్ ఓఝా తెలిపారు. (ఏంకాం.,) కామర్స్ లెక్చరర్ రెండు (2) పోస్టులు,కెమిస్ట్రీ లెక్చరర్ ఒక పోస్ట్ (1),కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ లెక్చరర్ రెండు పోస్టులు (2),మ్యాథమాటిక్స్ లెక్చరర్ ఒక పోస్ట్ (1),పొలిటికల్ సైన్స్ లెక్చరర్ ఒకటి (1),తెలుగు లెక్చరర్ రెండు పోస్టులు (2),హెల్త్ కేర్ /మైక్రోబయాలజీ లెక్చరర్ ఒక పోస్ట్ (1) సబ్జెక్టులు బోధించడం కోసం (1) జనరల్ అభ్యర్థులైతే సంబంధిత సబ్జెక్ట్ లో కనీసం 55%, ఎస్సీ లేదా ఎస్టీ అభ్యర్థులైతే కనీసం 50% మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు అప్లై చేసుకోవచ్చున్నారు. సంబంధిత సబ్జెక్ట్ లో నెట్ / స్లెట్ / సెట్ / పీహెచ్.డీ ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలియజేశారు.ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 21-07-2026 నుండి 22-07-2026 (రెండు రోజులు) వరకు ఆఫీస్ టైమ్ లో అనగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు అప్లికేషన్ ఫామ్కు అన్ని విద్యార్హతలు, కాస్ట్, ఆధార్ మొదలగు నకలు కాపీలు, గతంలో ఏదైనా డిగ్రీ కళాశాలలో పని చేసిన అనుభవం ఉంటే సంబంధిత ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్ జతచేసి దరఖాస్తు సమర్పించవలసిందిగా కోరడమైనది.గడువు దాటిన తర్వాత (అనగా 22-07-2026 వ తేదీ సాయంత్రం 4:30 గంటల) వచ్చే అప్లికేషన్స్ స్వీకరించబడవు. అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో 23-07-2026 న ఉదయం 10 గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పెద్దపల్లి నందు ముందుగా అప్లికేషన్ ఇచ్చిన వారు ఇంటర్వ్యూ కి హాజరు కాగలరని తెలియజేశారు. 23-07-2026 న ఒరిజినల్ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తో పాటు, డెమో మరియు ఇంటర్వ్యూ నిర్వహించబడును. ఆసక్తి, అర్హతలు కలిగిన నిరుద్యోగ యువతీ - యువకులు అప్లై చేసుకొని ఇంటర్వ్యూ కి హాజరు కావొచ్చని ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎల్ నినో - ప్రత్యామ్నాయ ఉద్యాన పంటల ప్రణాళిక అవగాహన సదస్సు

**మేడిపల్లి, జూలై 21 (జనంసాక్షి):**
మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామంలో ఉద్యాన పంటల సాగు, ఎల్ నినో - ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక, ఆయిల్ పామ్, కూరగాయలు, డ్రిప్ పరికరాలు మొదలగు విషయాలు పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఉద్యాన అధికారి జగిత్యాల డివిజన్ బి. మంజువాణి తక్కువ నీటితో సాగుకు అనుకూలంగా ఉండే ఉద్యాన పంటలు కూరగాయలు, పండ్లు, పూల సాగు గురించి వివరించారు. వర్షాభావ పరిస్థితుల్లో, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఉద్యాన, ఆయిల్ పామ్, కూరగాయలు, పండ్లతోటలు సాగు చేయాలని తెలిపారు. రోజు వారీగా ఉపయోగించే నూనె, కూరగాయలు, పండ్లు, పూలు మొదలైన పంటల దిగుమతులపై ఆధారపడకుండా స్వయం సమృద్ధి సాధించాలని, గ్రామంలో తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి నిచ్చే, కూరగాయలు, పండ్లు, పూలు, మల్బరీ, ఉల్లి మొదలైన మార్కెట్ డిమాండ్ ఉన్న తోటలు సాగు చేయాలని విజ్ఞప్తి చేశారు. పంట మార్పిడి ద్వారా సంప్రదాయ వరి సాగు చేసే గ్రామాల్లో ప్రధానంగా ఆయిల్ పామ్ సాగును చేపట్టాలని. ఒకసారి ఆయిల్ పామ్ సాగు చేస్తే 30 ఏండ్ల వరకు దిగుబడి వస్తుందని, ఒక ఎకరానికి 4200 రూపాయల నాలుగేండ్ల వరకు ప్రభుత్వం రాయితీ ఇస్తుందని, ఎకరానికి మొక్కల కొరకు 11001 రూపాయలు రాయితీ ఇస్తుందని తెలిపారు.ఒక ఎకరం వరి సాగుకు ఉపయోగించే నీరు, బిందు సేద్య పరికరాలతో మూడు నుండి నాలుగు ఎకరాల వరకు ఆయిల్ పామ్ మరియు ఉద్యాన పంటలు సాగు చేపట్టవచ్చునని, సూక్ష్మ సేద్య పరికరం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు వినియోగిస్తూ కూరగాయలు, పూలు, పండ్ల తోటల సాగు చేపట్టి డ్రిప్పు పరికరాలకు 70-90% వరకు ప్రభుత్వం రాయితీలు లభిస్తుందని, భూమిలోని తేమ అరకుండా వుండటానికి మరియు డ్రిప్ ద్వారా అందించిన నీరు



త్వరగా ఆవిరి కాకుండా మల్చింగ్ పద్ధతి అవలంబించాలని, మల్చింగ్ వేసుకొనుటకు గాను ప్రభుత్వం 50% రాయితీ అందజేస్తుంది రైతులకు వివరించారు. కొద్దిపాటి వర్షం పడిన కూడా వర్షపు నీటిని నిల్వ చేసుకొని వినియోగించుకొని, అందుకు గాను ఫామ్ పాండ్ నిర్మించుకోవాలని, ఇందుకు గాను ప్రభుత్వం రాయితీలు అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూమేష్ మాట్లాడుతూ రైతులు ఆయిల్ పామ్ తో పంట మార్పిడి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరి ఫ్ పి సి ఏల్ సీఈఓ, డైరెక్టర్లు,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బురదమయంగా మారిన సీసీ రోడ్డు - ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



**ముత్తారం జూలై 21(జనంసాక్షి)**
పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పారుపల్లి గ్రామంలోని సీసీ రోడ్డు బురదమయంగా మారడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలకు వెళ్లే మార్గంలో రోడ్డు మొత్తం బురదతో నిండిపోవడంతో నడవడానికి కూడా ఇబ్బందిగా మారింది. దీంతో విద్యార్థులు జారి పడే ప్రమాదం ఉండటంతో పాటు సమయానికి పాఠశాలకు చేరు కోవడంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.స్థానిక ప్రజలు పలుమార్లు అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రోడ్డును మరమ్మతులు చేసి, విద్యార్థులు మరియు ప్రజలు సురక్షితంగా రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# ప్రభుత్వ విప్ పూజలతో వానదేవుడు కరుణించాడు

## - వార్డు కౌన్సిలర్ ఏడవ ఉట్ల వర ప్రదీప్

**సుల్తానాబాద్,జూలై 21(జనంసాక్షి) :**
సోమవారం ఏడవ వార్డు లో జరిగిన బస్తి దవాఖాన శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుతో, ఏడవ వార్డు యాదవ మహిళలు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేయించి, వర్షాలు సమృద్ధిగా కురవాలని అమ్మవారలను వేడుకోవడంతో, కరుణించిన వానదేవుడు సోమవారం రాత్రి నుండి వర్షాలు ప్రారంభమయ్యాయని ఏడవ వార్డు కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్ తన ఆశాభావాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణ రావుకు ఏడవ వార్డు మహిళలు, ప్రజలు, కౌన్సిలర్ వర ప్రదీప్ కృతజ్ఞతలు తెలిపారు. ఎల్ ని నో ప్రభావంతో వర్షాలు కురవక పోవడంతో, ప్రతిపక్షాలు రాద్ధాంతం చేయడం తగదని, ఈ వర్షాలతో ప్రతిపక్షాలకు చెక్ పెట్టినట్లు అయిందని వర ప్రదీప్ తెలిపారు. అంతేకాకుండా వర్షాలు కురవాలని ముస్లిం మైనార్టీలు, మహిళలు కూడా వానలు సమృద్ధిగా పడాలని ప్రత్యేక పూజలు నిర్వహించినందుకు పేరుపేరునా వర ప్రదీప్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరో వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

**- ప్రజా సమస్యల పరిష్కారం కోసమే కార్యాలయం ప్రారంభం**
**- ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్..**



**సుల్తానాబాద్,జూలై 21(జనంసాక్షి) :**
ఆరవ వార్డు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఆరవ వార్డులోని సుభాష్‌నగర్‌లో, కౌన్సిలర్ బాకం సాయికిరణ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ భాకంసాయికిరణ్ మాట్లాడుతూ,ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆరవ వార్డు కౌన్సిలర్ సాయికిరణ్, తెలిపారు. ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే కార్యాలయంలో తెలుపాలని కోరారు. ఈ,కార్యక్రమంలో నాయకులు న్యాతరి దేవేందర్, న్యాతరి శంకర్, ఆరేపల్లికిరణ్, మామిడిపల్లి శ్రీకాంత్, న్యాతరిదుర్గయ్య, ఆరేపల్లిరత్నం తదితరులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ పై బిజెపి సమావేశం

**సుల్తానాబాద్,జూలై 21(జనంసాక్షి) :**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు, బిజెపి ఆధ్వర్యంలో, అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్యక్షతన రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా, మున్సిపల్ 17,బూత్ ల బి,ఎల్,ఎ,2ల సమావేశము ఎస్వార్ గార్డెన్స్ నీరుకుల్ల రోడ్ లో నిర్వహించారు. ఈ,సమావేశానికి మున్సిపాలిటీ ఇన్చార్జి జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్ బిఎల్ఎ,1 బెజ్జంకి దిలీప్ కుమార్ హాజరయ్యారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ 17 బూత్ లలో ఎలెక్ట్ చేసిన బి ఎల్ ఎ,2 లు చేయవలసిన విధి నిర్వహణ కార్యక్రమాల పై అవగాహన కల్పించారు. ఈ,కార్యక్రమములో సుల్తానాబాద్ మున్సిపాలిటీ బి ఎల్ ఎ -2 లు లంక శంకర్, కందునూరి కుమార్, ఎల్లంకి రాజన్న, ఎగోలపు సదయ్య గౌడ్, ఎలవేని తిరుపతి, బూసారపు సంపత్, నూనె మహేష్, బండారి లత, వల్స సాయి కిరణ్, బుర్ర సతీష్ గౌడ్, కొయ్యడ శ్రీకాంత్, బత్తుల చంద్రశేఖర్, పోచంపల్లి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా ఆటో జేఏసి కన్వీనర్ గా ఎనగందుల నాంపల్లి

**సుల్తానాబాద్,జూలై 21(జనంసాక్షి) :**



పెద్దపల్లి జిల్లా ఆటో జేఏసి ఆడ్ హాక్ కమిటీ జిల్లా కన్వీనర్ గా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ ఆటో డ్రైవర్ ఎనగందుల నాంపల్లి నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి రాజు లు ప్రకటించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా ఆటో యూనియన్ సమావేశంలో నాంపల్లి ని జిల్లా కన్వీనర్ గా నియమించారు. ఈ సందర్భంగా ఎనగందుల నాంపల్లి మాట్లాడుతూ, ఆటో కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని. జిల్లా కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేస్తూ కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాల్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన, రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జనగామ కుమార్, ఐబి చారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుగూడాల సాయిలు లకు నాంపల్లి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమంను పరిశీలిస్తున్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్

**ఎల్లారెడ్డిపేట, జూలై 21, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్, బండలింగంపల్లి గ్రామాలలో ఓటరు నమోదు సవరణ ఎస్ఐఆర్ కార్యక్రమంను సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఎల్ఓలు, బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండి ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలిస్తూ ఎస్ఐఆర్ ప్రతులు ఇంకా అందజేయని ఇంటికి అందజేసి వారికి అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్క ఓటు కీలకంగా నమోదు చేసే బాధ్యత ఉందన్నారు.



# పట్టుదలతో చదివితే లక్ష్యాన్ని సాధించవచ్చు

## - సరస్వతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్

**రామడుగు(జనంసాక్షి):**
విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో చదివితే అనుకున్నది సాధించవచ్చని సరస్వతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ అన్నారు. విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో చదివి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ఆలిండియా బార్ కౌన్సిల్ ఎగ్జామ్లో అర్హత సాధించిన 2016?17 పదో తరగతి పూర్వ విద్యార్థిని గుంటి లావణ్య ఆ/సే మల్లేశం, వెలిచాల మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లావణ్య తన పెళ్లి తర్వాత చదువును కొనసాగించి అనుకున్న లక్ష్యాన్ని సాధించిందన్నారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం లావణ్యను బొకేతో అభినందించారు.

# వేద పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## - రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, జూలై 21 (జనంసాక్షి):**



వేద పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పార్వతీ రాజరాజేశ్వర అఖిల భారత వేద శాస్త్ర స్మార్త ఆగమ విద్వత్ సదస్సు, వేద స్మార్త పరీక్షా మహోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు అర్చకులు, వేద పండితులు స్వస్తితో స్వాగతం పలికారు. అనంతరం ఆయన శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేయగా, ఆలయ ఈవో రమాదేవి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం వేద?స్మార్త పరీక్షా మహోత్సవాల ప్రారంభానికి సంకేతంగా వేదపండితులతో కలిసి జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ వేదాలు మన సనాతన ధర్మానికి మూలస్తంభాలని అన్నారు. వేదాలను పరిరక్షించడం అంటే ధర్మాన్ని పరిరక్షించినట్లేనని పేర్కొన్నారు. భారతదేశంలోని ఆధ్యాత్మిక సంప్రదాయాలు, ఆగమ శాస్త్ర విధానాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, ఇతర దేశాల ప్రజలు సైతం మన సంస్కృతిని అధ్యయనం చేస్తున్నారని తెలిపారు. వేద విద్యను భావితరాలకు అందించేందుకు ఇలాంటి వేద స్మార్త పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి విశేష ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో ఆలయాల అభివృద్ధితో పాటు ఉద్యోగ నియామకాలు కూడా చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. వేములవాడ రాజన్న ఆలయం అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తన లక్ష్యమని తెలిపారు. వేద విశ్వవిద్యాలయం ఏర్పాటు, సంస్కృత విద్యాభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని ఇప్పటికే అసెంబ్లీలో ప్రస్తావించినట్లు వెల్లడించారు. అలాగే ఈ నెల 30, 31, ఆగస్టు 1వ తేదీన నిర్వహించనున్న వరుణ యాగం ద్వారా సకాలంలో వర్షాలు కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని, లోక శాంతి, లోక కళ్యాణం చేకూరాలని స్వామివారిని ప్రార్థించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, నాయకులు తదితరులు ఉన్నారు.

# డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థుల పాత్ర కీలకం

## చదువుతో పాటు క్రమశిక్షణ, సామాజిక బాధ్యత కూడా అలవర్చుకోవాలి:సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి

**ఎల్లారెడ్డిపేట, జూలై 21, (జనంసాక్షి) :**
డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి విద్యార్థులకు సూచించారు. ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రాచర్ల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు డ్రగ్స్ వలన కలుగు దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి తమ లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు ఆరోగ్యాన్ని, కుటుంబాలను, భవిష్యత్తును నాశనం చేస్తాయని తెలిపారు. ఎవరైనా మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సైబర్ నేరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు, నకిలీ వెబ్‌సైట్లను నమ్మవద్దని సూచించారు. ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్ వర్డులు, ఎవరికీ వెల్లడించవద్దని తెలిపారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ ఫోన్ చేయడంతో పాటు సమీప పోలీస్ స్టేషన్‌లో లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగించడం, మైనర్లు వాహనాలు నడపకుండా ఉండడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయకుండా ఇతరులకు కూడా అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. చదువుతో పాటు క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను కూడా విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. మంచి అలవాట్లు, నైతిక విలువలు, చట్టాల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించడం ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తును విజయవంతంగా తీర్చిదిద్దుకోవడంతో పాటు సమాజ అభివృద్ధికి కూడా తోడ్పడగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సర్కిల్ సిఐ వెంకటేష్, ఎస్ఐ రాహుల్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



